# శిక్షార్హుడు

*  రచన: శ్రీ అడపా రామకృష్ణ  *

నాలుగు రోడ్ల కూడలి. నడిచిపోతున్నాను. నడి బజారు రద్దీగా వుంది.

మనకు చికాకుపరిస్తే అలా రోడ్డుమీద కాళ్ళీడ్చడం ఓ అలవాటుగా అబ్బింది. చివరికదో – సరదా అయిపోయింది.

వందలాది జనం మధ్యనుంచి అలా పోతుంటే ఏ విచారము, విసుగులేకుండా ప్రశాంతంగా వుంటున్నట్లుంటుంది.

ఫుట్ పాత్ మీద పశువులు అటు ఇటూ పచారులు చేస్తున్నాయి. ఎదురుపడితే మీదపడి పొడుస్తున్నాయి కూడ!

అది మున్సిపాలిటీవారిచ్చే తర్ఫీదులావుంది.

సైకిళ్ళు, రిక్షాలు, రణగొణధ్వనులు చేస్తున్నాయి. మరోప్రక్క చెవుల్ని చిల్లుపెట్టి అదరగొడుతున్నాయి మోటార్ల హారన్లు.

హోటల్సనుంచి రఫీ సాంగ్స్ మహా జోరుగా వినవస్తున్నాయి.

'బాబూ! పైసా ధర్మం చేయండి నాయినా!'

ఫుట్ పాత్ మీదనుంచి బిచ్చగాడి ఆక్రందన. పేగులు బిగుసుకుపోతున్నట్లు అరుస్తున్నాడు. అటువైపెవరి కళ్ళూ, కాళ్ళూ తిరుగుటలేదు. వాడి అరుపులు ఎవరి హృదయాల్ని తాకటంలేదు. కాని, వింటూ అసహ్యపడుతున్నారు.

కరుణ, దయ, సానుభూతి ఏ కోశానా కనిపించటం లేదు.

'పూర్ ఫెలో!'... బెగ్గర్!...! వీటి యర్థాలు మనకు చాలా భాషల్లో తెలుసు, అయినా ఏం లాభం!

హోటల్ బిల్లు చెల్లిస్తూ తేన్చుతున్నాడు. ఎదురుగా ఆకలి మంటకు, పొట్ట చేత్తో పట్టుకొని దీనాతి దీనంగా యాచిస్తున్నా మనకు పోవటంలేదు.

డబుల్ ఇడ్లీ సాంబారుతో సంతృప్తిచెందాడు. పైసా దానం చేస్తే! ... కాదు వాడి చేతిలో వేస్తే! ... అమ్మయ్యో! అంతటి పుణ్యకార్యాన్ని తలపెట్టడమే!

అయినా ఒరిగేదేమిటి? మనం కాకపోతే మరొకడు వేస్తాడు. ఈ పైసా ఓ లెఖ్ఖా!

ఆఫ్ట్రాల్! దీనితోనే బ్రతుకు వెళ్ళబుచ్చుతాడా_యేమిటి? మన వెర్రిగాని!!

మూర్ఖంగా అంతా అనుకుంటున్నదే! అలానే ఎవరికి వారు సర్దిపుచ్చుకుని తప్పించుకుంటున్నవారే! ఆకలితో కొట్టుకుంటున్నా మమతకు మానవత్వానికి అర్థాలు వెతుకుతునే వున్నాం!

మలుపు తిరగబోయాను...

ఆ మలుపులో, నా మదిలో తలపులెన్నో మెదిలాయి. నా జీవితం చాలా మలుపులు తిరిగింది. పాములా మెలికలు తిరిగి పారిపోతోంది రోడ్డుప్రక్క మురికి కాలువ.

'మలుపు' ముచ్చటైన మూడక్షరాలు, ఆ అక్షరాల్లో ఎన్నెన్నో అనుభూతులు – బడబాగ్నులు! తలచుకుంటే భయం, బాధ, ఏదో వెలితి, కలత! ప్రేమలు_భగ్నం_బలి తెగించటం – భంగపాటు. మలుపుకు మరో అర్థం ఏమిటి?

...వద్దు...వద్దు...తలచుకుంటే తీరని వ్యధతప్పా ఇంకేముంది?

ఆ రోడ్డు మలుపులో రెండు నిముషాలు సినిమాహాలు దగ్గర ట్రాఫిక్కు ఆపింది.

ఆడవాళ్ళు షోకిల్లాలై రిక్షాల్లో దిగుతున్నారు. నిలుచున్నవాడిని వెనుక తోపులాటతో ముందుకు కదిలాను. ఓ కౌడీమూక ఎదురుపడింది. రోడ్డు రోమియోలంటే సరిపోతుందేమో వార్ని! అందరి రాకపోకలను నిలిచి చూస్తున్నారు. కాలుస్తున్నారు 'నెంబర్ టెన్'_తీవికి, స్టయిలికి లోటులేదు. చూచేవారికి వెగటుతప్పా!

ఆ సాలి గూడులో చిక్కుకున్నాడు ఓ ఆసామి. నల్గురు నాలుగువైపుల కాచి మనిషిని చిత్తుగా నలిపి వేశారు నల్లని నలిపివేసినట్లు:

ఒక్క క్షణం తరువాత ఖాళీ జేబుల్ని చూచుకొని బిత్తరపోయాడు.

బెంబేలుపడి బేజారెత్తిపోయాడు. కంగారుగా జనాన్ని తోసుకుంటూ నలువైపులా పరుగులు తీసాడు.

పిచ్చివాడనుకుంది జనం:

'మెంటల్ వీక్ నెస్ గా వుందేమో? పక్కవాళ్ళ కామెంట్.

ఆ, ఆసామికి మాత్రం నోటమాట పడిపోయింది. అక్కడే, అప్పుడే నా మనసు క్షోభించింది! విపరీతంగా నొచ్చుకున్నాను, బాధపడ్డాను.

ఆ, ఆసామి గురించికాదు, అతడి పర్సు పోయినందుకు కాదు.

ఆ పర్సును కాజేసిన వాళ్ళల్లో ఒకడిగురించి. వాడు నాకు తెలుసు...

అయినా నేనేమీ చేయలేను, ఆటంకపరిచి అడ్డగించలేను.

ఏదో అశక్తత, బలహీనత నా చుట్టూ వున్నాయి. అది మెయిన్ రోడ్డు_పోలీసులు తిరుగుతున్నారు. దేశంలో పోలీసుల సిబ్బందికి కొదువలేదు. అయినా దోపిడీలు, దొంగతనాలు తగ్గటంలేదు. ఎవరిలో ఎవరు ఏకమై తిరుగుతున్నారో అంతు చిక్కని విషయం.

ఏమైనా దొరికితేనేగదా! దొరకనంతకాలం దొర, వాడె పెద్దమనిషై చలామణి అవుతాడు.

ఎంత పతనావస్థకు దిగజారిపోయింది సంఘం. ఎదుట వ్యక్తిని దారుణంగా కొల్లగొట్టటంలో ఎంత సరదా! సంతోషం!

దోపిడీ, దొంగతనం, దుర్మార్గం, దౌర్జన్యం వీటితో నిండివున్నది మన సమాజం.

అలాంటిదాన్ని సమాజం అనడం పొరపాటు. సమైక్యత అంటూ ఏకీభావం ఎక్కడుంది? ఇది వొక కీకారణ్యం, మనుషులు తిరిగే అడవి ప్రదేశం, జీవిని జీవి దుఃఖపెట్టుటకు ఈ మనిషి మృగాల సహజ లక్ష్యం_లక్షణం!

♦ ♦ ♦

నాకు చాలా బాగా జ్ఞాపకమున్న సంఘటన.

దొంగతనం రంపతనంకన్నా హీనమైంది! మా మేనత్త, ఆవిడిగారి కుమారరత్నం, మా అన్నయ్య పెండ్లికి దర్శనమిచ్చారు.

ఆమె ఒకరకం మనిషి. ఆవిడకు మాకు, తెలుపు నలుపులో నున్నంత తేడా కనిపిస్తుంది.

పిలవని పేరంటానికైనా సంసిద్ధురాలౌవుతుంది తాయారమ్మలా! అదను పుచ్చుకొని, తలవనితలంపుగా చిచ్చురేపి చక్కా బండెక్కేస్తుంది.

ఎన్నెన్నిమార్లు తలవంపులు జరిగినా, అవన్నీ మరిచి, సిగ్గు విడిచి ఇంటికొస్తుంది.

ఏం వదినా మేము లేకుండా, రాకుండానే కార్యం ముగించెద్దా మనుకుంటున్నావా? అంటుంది. ఏమిటో ఆ దర్జా! ఎవరిచ్చారో అధికారం! తిండిపెట్టి తరిమినా మళ్ళా ఆ పంచకే చేరుకుంటుంది కుక్క. అందుకు మనం దాన్ని విశ్వాసంగల జంతువని వాఖ్యానం చేస్తాం!

కాని ఈమెది విశ్వాసం కాదు: విషకుంభం! ఆమెది చెలగాటం, మాది ప్రాణసంకటం!

పెళ్ళి అట్టహాసాలు, హంగామాలు చూచి లోన కుత కుతలాడి పోయింది.

కిక్కిరిసివస్తూ పోతున్న జనాన్ని చూచి గిజగిజలాడి పోయింది.

కళ్ళల్లో కారాలు పులుముకొని మంటలుపెట్టుకొంది. మా యెడల కుళ్లు, మత్సరం, ఈర్ష్య, ద్వేషం పెంచుకుంది.

ఎందుకో కాదు? ఆమె కూతుర్ని చేసుకోవటానికి ససేమిరా ఒప్పుకోలేదని!

నల్లగా వుంటుందని, నగుబాటు చేసి వెక్కిరిస్తున్నామని అపనిందవేసి లేనిపోని ఆరోపణలు చేస్తుంది.

Regd Trade Mark
DOVETEX
TRADE MARK
No. 162919.

ఫోన్ : 22217 "తంతి : డౌటెక్స్"

డౌటెక్స్ కంపెని

(ఉత్పత్తిదారులు, రవాణాదార్లు)

బెడ్ షీట్స్-టవల్స్, ధోవతులు, టర్కీ జక్కాడ్ టవల్సు మొదలైనవి, చేనేత బట్టలు మరియు నూలు వ్యాపారస్థులు.

నెం. 14, మహల్ 2 వ వీధి, మధురై (S. I.)

ఆమెది పగ-త్రాచుపగ !

ద్వేషం, పగ, కోపం వున్నవారు దేన్నీ సులువుగా సాధించలేరు. అంతేకాదు క్షీణదశనుకూడా అవే దోహద మిస్తాయి.

'కట్నాని కాశపడి పోయారండి!' అంటుంది పక్కింటామెతో!

'అలానా! ఆహా! నిజమేనా? అంది అవతల పడుచు. కాకపోతే ఏమన్నా ఈడూ జోడూ వుందటండీ!'

'ఆ! నిజమేలెండి! బాగా చెప్పారు! అందామె! .

ఇటూ అటూ వున్నవీ లేనివి నలుగురితో వసపోస్తుంది. ఇంటిగుట్టు రచ్చ కెక్కిస్తుంది. నవ్వుతూనే మరోవైపు నుండి గునపంపెట్టి పొడుస్తుంది. అది ఆమెకో సరదా! ఇలాంటి వారింకా అక్కడక్కడ తారసపడుతునే వుంటారు.

'పూజారిని గదిలోకి పిలవండి' నాన్నగారి అరుపు. 'ఏమండోయ్! తాంబూలంపైన పదిహేను రూపాయలు కనపడటం లేదండి' అమ్మ ఆందోళనగా అంది 'ఇప్పుడేగా అక్కడ పెట్టాను, సరిగ్గా చూడవే' నాన్నగారు కసురుకున్నారు.

'అబ్బబ్బ! చెప్తున్నాను కదండి కనపట్టంలేదని విసుగ్గా అరిచింది.

'సరిగ్గా కళ్ళుపెట్టి చూడవే, అక్కడ పెట్టినవి ఉన్నట్లుండి ఏమవుతాయి.' .

అక్కడే పెట్టావా? మరో దగ్గరపెట్టి మరిచి పోలేదు కదా?'

మెల్లగా మా మేనత్త అందుకుంది. 'పోన్లెండి! ఎవరిని మాత్రం ఇప్పుడే మనగలం?'

రబస కాకుండా అమ్మ సముదాయించింది.

నేను మాత్రం పసికట్టాను.

మేడ మెట్లెక్కి పైకివెళ్ళాను.

మేడమీద స్వచ్ఛమైన వెన్నెల కురుస్తోంది.

కొందరి జీవితాలకది జీమూతంగా వుంది.

మేడమీద సిగరెట్ పొగ, ట్యూబ్ లైట్ క్రింద పత్రముక్కల 'గాంబ్లింగ్'

ఆ ఆట చూచి సరదా పడుతున్నట్టు లైటునిండుగా ముందాగా వెలుగుతోంది.

మా మేనత్త కొడుకు నరహరి వాడంటే నాకు అభిమానమే కాని ఆ ప్రవర్తన చూస్తే నాకు మంట.


ELLEN

ఎలెన్ మోటార్లు మరియు పంపులు

ఆంధ్రప్రభుత్వముచే అధికారము పొందియున్నది:



: *Manufacturers of* :—
* Single Phase Motors. * 3 Phase Motors. * Centrifugal Pumps. and * Domestic Pumps. * Domestic Mono Block.



*for Particulars* :—

**ELLEN INDUSTRIES**

**Peelamedu : : Coimbatore-4.**

: బ్రాంచి :

ఎలెన్ ఇండస్ట్రీస్

7-8-177, ఘన్ మండి

**సికిందరాబాదు-3 (ఎ. పి.)**

మాంచి పట్టులోవున్నాడు. డబ్బంతా వాడివయసు లాగే పారీయంటుంది. అయినా ఫ్రంట్ పోకెట్ లో నుండి నలిగిన నోట్లును దీస్తునేవున్నాడు.

లెఫ్ట్ హేండులో వ్రేళ్ళమధ్య సిగరెట్టు దీనంగా కన్నీటిలా పొగను వదులుతూ దీనంగా కాలుతోంది.

నన్ను చూచి గబుక్కున దాచేసాడు. వెధవకు భయం. ఎందుకో? డబ్బుకు లోటులేదు. అభయ హస్తం చూపే తల్లి వుంది.

డబ్బు కాజేసేటప్పుడు వుండదా భీతి. చేతిలో ఆడుతోంది. అది ఎక్కడిది? ఎలా వచ్చింది? అనవసరం! అవసరం తీరుతోంది. జల్సా, ఖుషీ చాలు మనిషికి-అంతకన్నా కావలసిందింకేముంది.

నీ వెంత తెలివైన వాడివైన, లేక పచ్చిమోసగాడివైన చేతిలో డబ్బుంటే నీ యంత గొప్పవాడు మరొకడు లేడు.

నరహరి కొట్టేసిన పదిహేను రూపాయలు, నాలుగు సెకండ్ షోలకు అరవై నిముషాల పేకాటకు సరిపోతుంది. వాడికి గడిచి పోతుంది.

కాలం గడిపేయటం చాలా తేలిక, అది ఒకరికి బోధించనక్కర్లేదు. దాన్ని వుపయోగించటం మాత్రం అందరికీ తెలియదు.




ఎవరికీ తెలియకుండా, చెప్పాచేయకుండా, నింపాదిగా జేబులో వేసుకొని తీసుకుపోవటం న్యాయంగా దొంగతనమే అనిపించుకుంటుంది.

మరి దొరతనమో?

కాలేజీ బస్సులో పదమూడు స్టాప్ లు దాటి, ఎనిమిదిపైసలు టికెట్ తీయడం, లేకపోతే ఆ తోపులాటలో నెమ్మదిగా దిగి జారిపోవడం, అదిగాక మరికొందరు క్రిందటిరోజు టికెట్ జాగ్రత్తగా దాచి మరుచటిదినం చూపడం: అది దొరతనం.

ఈ రెండూ అవినీతికి చెందినవే, అన్యాయాలే, అయినా వాటికే విలువనిస్తున్నాం.

బస్సు టికెట్ కు కక్కుర్తి చూపేవాడు రేపుదేశాన్ని ఉద్ధరించటానికి బయలుదేరతాడు.

'కట్నాలుకోసం చదువులు'

'ఇది నశిస్తే గాని లేదు పురోగతి'

ఈ వాక్యాలు లక్షసార్లు పుస్తకాల్లో, పేపర్లలో చదివాం. కోటాదికోట్లు సార్లువిన్నాం: అంటున్నాం, లాభం, గుండుసున్నా గులకరాయిలా వుంది. ఎన్నో మార్లు చర్చించుకున్నా ఆచరణలేనిదే ఏమి ప్రయోజనం.

ఒకమారు ఓ జంటిల్ మన్ ఫ్యాన్సీ షాపులో దూరాడట. వందవోటు మార్చటానికి మనసు అంగీకరించలేదు గాబోలు, అటూ ఇటూ ఓమారు చూచాడు. ఎదురుగా కనిపిస్తున్న జాడీలోనుంచి ఆరు చాకలెట్లు తీసి జేబులో వేసుకున్నాడు. కాని షాప్ వాడి కంట్లో అది చోరీక్రిందే అయిపోయింది. వాడు నవ్వి పూరుకున్నాడట, మర్యాదస్థుడని :

జంటిల్ మన్ కు తల కొట్టేసినట్లైంది.

స్టేటస్ కు, ప్రిస్టేజికి లోటువైంది, అప్రతిష్టను సహించలేకపోయాడు. వెంటనే పోలీస్ స్టేషన్ కు తనే రింగ్ చేసుకున్నాడు. షాపువాడు. అయోమయంగా చూచాడు. పోలీసులు వచ్చారు. తనంతటతనే చెప్పుకుని అరెస్ట్ చేయించుకున్నాడు.

కోర్టులో హాజరయ్యాడు. కోర్టువారు ఎలాంటి శిక్ష వేయాలో తెలియక తననే విధించుకోమన్నారు.

[illegible]రు చాకలెట్లు దొంగిలించినందుకు ఆరుమాసాలు: [illegible]క్కొక్క చాకలెటుకు ఒక్కొక్కనెల చొప్పున [illegible]ంచుకున్నాడు.

(ఈ వివేషం డైలీలో చదివినట్టు గుర్తు) ఏమైనా దొంగతన తప్పుల్ని తెలుసుకొని, పశ్చాత్తాపం చెందటం గొప్పతనానికి నాంది.

కాని, ఇది ఇంట్లో దొంగతనం, అంత నీతీ నిజాయితీ ఎక్కడేడ్చింది.?

ఒక పంచలో పడివున్న వాళ్ళే కళ్లల్లో నిప్పులు నింపుకుంటున్నారు గదా!

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడన్న సామెత కొత్తదేమీ కాదు.

ఈ హీరో నరహరి పదిసంవత్సరముల ఈడులో ఓ చిన్న ఘనకార్యం (వాడిదృష్టిలో) చేశాడు. ఇప్పుడు పదిహేడేళ్ళ వాడయ్యాడు.

ఏం చేస్తున్నాడు?

చిన్నదైనా పెద్దదైనా దొంగతనం, దొంగతనమే, దొరతనం తెలివైన వాళ్ళకే వర్తిస్తుంది.

ఏదో శుభకార్యానికి మా మేనత్త, అబ్బాయివచ్చి, తిరుగు ప్రయాణాది మరునాటికి నిశ్చయించుకున్నారు.

ఇంటి ఆడపడుచు అని పసుపు కుంకమతో యివ్వటానికి అమ్మ ఏభైరూపాయలు పెట్లోవుంచింది. అవి ఆ రోజునే కనపడలేదు.

ఇంట్లో పదిమంది వున్నారని అందర్నీ తప్పు పట్టగలమా?

అమ్మ పిచ్చెత్తిపోయినంత పనిజేసింది.,,

డబ్బువల్ల ఎన్నెన్ని ఘోరాలు, నేరాలు జరగటం లేదు. సాధారణంగా పిచ్చిగాని, వెర్రిగాని డబ్బువల్లే కలుగుతుంది.

అమ్మ ఇల్లంతా చిందరవందర చేసేసింది. ఒక్కొక్కర్ని పట్టుకు దులిపేసింది.

'దొంగతనం చేస్తే పుట్టగతులుండవ్రా!' బామ్మ పెద్ద రిమార్కు చేసింది.

'పుడతారో ఛస్తారో ఇప్పుడు మనగతేమిటి?' నాన్నగారి బాధ.

ఆ మర్నాడు ఉదయం నేను నిద్రలేచి వీధి గుమ్మంలోకి వచ్చాను. రోడ్డంతా నిర్మానిష్యంగా వుంది. వీది లైట్లు అప్పుడే ఆరాయి. కోళ్ళుకూయటం లేదుగాని కుక్కల అరుపులు భరించలేనంత ఇదిగా వుంది.



రోడ్డుమీద రాళ్ళకుప్పదగ్గర నరహరి తచ్చాడుతున్నాడు...

ఉదయాన్నే వాడికక్కడేం పని? ఒక ప్రక్కగా నిల్చొని గమనిస్తున్నాను. ఒక్కొక్కరాయి పెల్లగిస్తున్నాడు నిధికోసం లోభిగా!

అంతలో మరోరాయి క్రింద చేయివుంచి ఏదో తీసి జేబులోకి కుక్కున్నాడు. అనుమానస్పందంగా దగ్గరకుపోయి పట్టుకున్నాను. గజగజ వణికిపోసాగాడు. వాడి రెండు కళ్లూ భయం భయంగా, నావైపు చూస్తున్నాయి.

అయోమయంలో 'అమ్మతో చెప్పకూ నీకూ యిస్తాను' అన్నాడు అదోలా ముఖం పెడుతూ.

'చప్ వెధవా! నోర్మూయ్!' అని ఒక్క లెంపకాయి వాయించాను.

వాళ్ళమ్మా, మా అమ్మా హడావుడిగా పరుగెత్తుకొచ్చారు.

ముందు మా మేనత్త నామీదే ఆ తప్పుతోయబోయింది. గట్టిగా కసిరి వాడిని మరో నాలుగు తన్నను తన్ని నిజాన్ని కక్కించాను.

'చిన్నవాడు ఏదో తెలియక చేశాడు. ఆ మాత్రం దానికే అంతలా కొట్టాలా? చూడు బుగ్గలెలా కందిపోయాయో!' రివ్వున నామీదికి లేచింది మేనత్తగారు.

చిన్నవాడికి ఆ మాత్రం ప్రోత్సాహం చాలనుకున్నాను. చిన్న చిన్న చోరీలే పెద్ద పెద్ద దోపిడీలకు పునాదిరాళ్ళని ఆ అమాయకురాలికి తట్టలేదు. అప్పట్నించి వాళ్లెప్పుడు వచ్చినా ఒక కన్ను నిఘావేసే వుటాం.

మళ్ళీ ఈనాడు అలాంటిదే జరిగింది. తల్లీకొడుకు కలసి కట్టుగా చేశారు. కాబట్టే (నా) ఆ కన్నుకూడా తెలిగ్గా మాయగలిగారు.

పెళ్ళి పూర్తయ్యింది. వాళ్లు బండెక్కేసారు.

ఇంట్లో సామాను సర్దుకున్నాం అన్నయ్యకు చదివించిన వెండి చెంబులు పళ్లాలు, మరికొన్ని బట్టలు మాయమయ్యాయి.

ఎవరినీ వేలుపెట్టి చూపే సాహసంలేదు, నరహరిగాడు ఇప్పుడు 'గారు' అయ్యాడు. తల్లి పురికొల్పితే తనయుడు పని పూర్తిచేస్తాడు.

(తరువాయి 68వ పేజీలో)

# కస్తూరి!

* రచన: శ్రీ ఎం. రామచంద్రా రెడ్డి *

చందమామ నింగిలో ప్రణయ కలాపము లాడుతున్నాడు తారకలతో. మందమారుతము మత్తుగ వీస్తోంది. వీటిని అకళింపు జేసుకొని జగత్తు నిదురిస్తోంది. ప్రకృతి సుందరి క్రొత్తశోభతో నవనవలాడుతోంది.

ఆనంద్‌కు నిదురరాలేదు. ఈజీ చైర్‌లో వాలి పైకప్పు కేసి చూస్తు ఆలోచనా నిమగ్నుడయ్యాడు. ఎన్నోపిచ్చి ఊహాలు స్ఫురిస్తున్నవి. సిగరెట్టు వెలిగించాడు. ఆలోచనలకు అంతుచిక్కలేదు. మరోసిగరెట్టు... సిగరెట్ల ధూమముతో మరో లోకాన్ని సృజించుకొన్నాడు. తనచుట్టు నాలుగుగోడలమధ్య, ఈ నవలోకములోనైన తన ఆలోచనలు నిరంతరాయముగ నివృత్తి కాగలవేమోనని తృప్తిపడ్డాడు.

అటుయిటు పచార్లు చేయసాగాడు.

ఇంతలో గోడగడియారము పన్నెండుగంటలు కొట్టింది. అతని ఆలోచనలకు అంతరాయము కలిగిస్తూ... కాదు, అతని బేలతనానికి అమాయత్వానికి వెకిలిగా నవ్వింది. ఆనంద్ దానివైపు జాలిగా చూచాడు. అందరు యిలాగే తమవృత్తిలో లోపములేకుండ నిర్వహిస్తే ఈ సమాజము, ప్రజాస్వామ్యము ఎంతో బాగుపడేదేమోనని నవ్వుకొన్నాడు.

ఆలోచనా తరంగాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి ఆ ఆలోచనలకు పరిష్కారమార్గము కావాలి. ఆత్మకు శాంతిచేకూరాలి. అలా అని ఆత్మవంచన చేసుకో కూడదు.. బీరువా తెరచి కస్తూరీ రాసిన ఉత్తరాన్ని మరోసారి చదువసాగాడు.

ప్రియమైన ఆనంద్!

మీకురాసిన ఉత్తరములలో యిది ఆఖరిదనుకుంటా అసలు యీ వుత్తరము కూడ రాసే పరిస్థితిలో లేను అయిన మీ మీదగల మమత, మమకారముచే, అనురాగబంధితురాలైనందున ఎలాగో ఓపికతో రాస్తున్నాను. ఏమిటిలా రాస్తున్నదని అశ్చర్యపోయి వుంటారని నాకు తెలుసు. ఇదివరకే మీ నిర్మల హృదయములో కల్లోలము చెలరేగి వుంటుంది. ఇది కల్పిస్తున్నది నేను కాదు. పరిస్థితులు. వాటికి మనము బానిసలము కాదని చెప్పగలరా? అసలు విషయము చెప్పలేదని ఆదుర్దతో కాదు ఆవేదనతో సెగలు గ్రక్కుతున్నారు కదూ!

ఏమని చెప్పను. ఏమనిరాయను ఆనంద్. ఆనందమైన మీ మూర్తిమత్త్వమునకు నేను మృత్యుదేవతలా ప్రతీకనయ్యాను.

ఇక చదవండీ!! మీరు పెళ్ళిచూపులకు వచ్చి వెళ్ళిన తరవాత వారము రోజులకు మాదగ్గర బంధువట రమేశ్ అనే అతను విశాఖనుండి యిక్కడికి బదిలో అయి వచ్చాడు. ఉద్యోగరీత్యా నెలకు ఐదువందలరూపాయలు జీతము. అతనికిచ్చి నన్ను ముడిపెట్టాలని చూస్తున్నారు తల్లిదండ్రులు.

ఏమండీ! మీవల్లు కంపరమెత్తి వుంటుంది. అచేతనావస్థకు దిగజారినారేమో? మాటాడరేమండీ?... అసలు విషయము విపులముగా చెప్పక చిత్రవధ చేస్తున్నానేమో? ..ఆఁ ..ఆయనకు కట్నము అక్కర్లేదు. పైగా

(61వ పేజీ తరువాయి)

తల్లితండ్రులే తప్పుడుతోవ తొక్కి పెడదారిపడితే అది చూచి తనయుడు ఆ అడుగుల్ని మడుగు లొత్తి నేర్చుకున్నాడంటే ఆశ్చర్యమేముంది.

◆ ◆ ◆ ◆

నిద్రలేవగానే డైలీ న్యూస్ పేపరందుకున్నాను. మధ్యపేజి చూడగానే నాకళ్ళు చెమ్మగిల్లి, బైర్లుకమ్మాయి.

'మొన్నటి ఆసామి. జేబుకత్తిరింపు గురించి అలాంటివి యింకా ఎన్నో దౌర్జన్యాలు జరిగినవని, అన్నింటిలోను ప్రముఖవ్యక్తిగా, గూడుపుఠాణి నడుపుతున్న నరహరికి జైలుశిక్ష' అని వుంది.

ఇంట్లో దొంగతనాలే ఊళ్ళదోపిడీలకు గట్టి పునాదులు వేస్తాయని ఋజువుచేశావా నరహరి! ఎప్పటికైనా నరహరి శిక్షార్హుడే!

ఈ శిక్ష ఏనాడో పొందివుండవలసి వచ్చింది అది ఈనాడు జరుగుతోంది. నాకుమాత్ర సంతోషంగానే వుంది:

[మనవి-ఇందులో సంఘటనలు నిజమనుకొన్నవారికి చేదుగా వుండవచ్చు. కల్పిత మనుకొన్నవారికి మరీ చప్పగా కనిపించవచ్చు, ఏమైనా ఇది ఒకర్ని ఉద్దేశించి వ్రాసినది కాదు — రచయిత]